
# భయం

సుబ్బారావు వెనక్కు చూశాడు. ఆ నల్ల టోపీవాడు కాస్త ముందుకు వచ్చాడు! ఒళ్ళు మండిపోయింది సుబ్బారావుకు! 'వీడెవడు శనిలా దాపురించాడు' అనుకొన్నాడు మనస్సులో. అయినా ముందుకుపోతూ, తిరిగి వెనక్కు చూశాడు! అంత మంది జనంలోనూ నల్లటోపీ తనను అనుసరిస్తూన్నాడని స్పష్టంగా తెలుస్తూనే వుంది. సుబ్బారావు ఆలోచనలు పరిపరి విధాల పోయాయి. ఎవడు వీడు? తన వెంట పడటానికి కారణం ఏమిటి? జరిగిన సంగతి యిది!

సుబ్బారావు 'మురళీ కేఫ్'లో సుష్టుగా టిఫిన్ చేసి బైటకు వచ్చాడు. అదే సమయంలో నల్లటోపీవాడు ఎదురుగా రావడం పరధ్యానంగా వున్న సుబ్బారావును 'ఢీ'కొట్టడం క్షణమాత్రంలో జరిగిపోయాయి. 'సారీ' అంటే 'సారీ' అని క్షమాపణలు చెప్పుకొన్నారిద్దరూ! సుబ్బారావు అతని ముఖం చూడలేదు. తొందరగా బయటకు వచ్చాడు.

'డర్టీ ఫెల్లో! దుస్తులన్నీ దుమ్ము చేశాడు' అనుకొని వెనక్కు చూశాడు. వాడు హోటలు లోపలకు వెళ్ళక, అక్కడ నిలుచుని తన వైపే చూస్తున్నాడు. రాస్కెల్! బుద్ధిలేక పోతేసరి, వెధవ టోపీ, వాడూను, అనుకొని ముందుకు పోయాడు సుబ్బారావు. దారిలో నర్సింహులు కొట్టుదగ్గిర ఆగి కిళ్ళీకొన్నాడు. సిగరెట్ వెలిగించాడు.

'బాబూ, మీకీ వూరుకొత్తా?' అన్నాడు



చందామామా వారి "దొరికితే దొంగలు"లో ఎన్. టి. రామారావు - గుమ్మడి - జమున

నర్సింహులు. సుబ్బారావుకు చిరాకేసి 'ఏం' అన్నాడు. వాడు నవ్వి 'మరేంలేదు! వెనకు వెనక్కు చూసుకొని నడుస్తున్నారేం!' అన్నాడు వళ్ళు మండిపోయింది. అయినా ఒకసారి నవ్వేసి, అక్కడనుండి కదిలాడు.

కొంతదూరం వెళ్ళగానే ఎదురుగా మాంచి స్పీడులో వస్తూన్న లారీ కనిపించింది. అది అసలే చిన్నదారి. ఎలాగో తప్పుకొన్నాడు! 'సర్'మని దూసుకు పోయిందిలారీ. సుబ్బారావు అటే చూస్తూ 'ఈ డ్రైవర్ వాలకం చూస్తే ఎవర్నో పరలోకానికి పంపించేటట్టున్నాడు' అనుకొన్నాడు. లారీ కనుమరుగయ్యింది. అటే చూస్తున్న సుబ్బారావు ఉలిక్కిపడి కళ్ళు పెద్దవి చేశాడు. నల్లటోపీ వాడు నర్సింహులు కొట్టుదగ్గర నిలుచుని తన వైపే చూస్తున్నాడు. 'ఇదేమిటి, వీడు

రచన :
"ఆదిత్య"

హోటలు దగ్గిర కనిపించాడు! అప్పుడే ఎలా వచ్చేడు' అనుకొని ముందుకు వెళ్ళిపోయాడు.

సాయంకాలం చీకటిపడేవేళ, ఫస్ట్ షో ప్రారంభించే సమయం! సినీమాలకు వెళ్ళిపోయేవాళ్ళు బాగా సింగారించుకొని, త్రుళ్ళుతూ నడుస్తున్నారు. కార్లు, బస్సులు రద్దీ ఎక్కువగావుంది. సుబ్బారావుకు సినీమాల పిచ్చి జాస్తి! అందులో రామావంటే పడిఛస్తాడు. వివాహబంధం సినీమా ఆ రోజే ఆఖరు! ఒకసారి చూసినా తిరిగి

డి.వి.ఎస్. ప్రొడక్షన్స్‌వారి

"మంగమ్మశపథం"లో

జమున



చూద్దామని బయల్దేరాడు. బాక్సు టిక్కెట్టు తీసి హాలులో ప్రవేశించాడు. ఒక మూల స్థలం చూసి కూర్చున్నాడు!

సినిమా ప్రారంభించే సమయంలో గేటు దగ్గర నల్లటోపీవాడు కనిపించాడు. 'వీడు నా వెంటపడ్డాడేం' అనుకొని, 'ఆః! నా వెంటపడటం ఏమిటి? నాలాగే సినిమా ప్రోగ్రాం వేసుకొని వుంటాడు. కాస్త టిఫిన్ చేద్దామని హోటలుకి వస్తే, నాకు కనిపించాడు. నాతోనే హాలువరకూ వచ్చాడు. ఇందులో విశేషం ఏముంది' అనుకోని సరిపెట్టుకొన్నాడు. నల్లటోపీవాడు సుబ్బారావుని చూసి నవ్వేడు. కాని, లైట్లారిపోవడం వల్ల సుబ్బారావది గమనించలేదు' సినిమా ప్రారంభించేరు. నల్లటోపీవాడు సుబ్బారావుకు నాలుగు సీట్ల వెనక్కూర్చున్నాడు.

సినిమా వదలగానే సుబ్బారావు బైటకు వచ్చాడు. రివ్వుమని చలిగాలి వేసింది. 'రిక్షాలో పోవడం చాలామంచిది' అనుకొన్నాడు. ఒక రిక్షా బేరమాడి కూర్చున్నాడు. రిక్షా ముందుకు కదిలింది. సినిమాలో సంఘటనలు బుఱ్ఱలో తిరుగుతున్నాయి. ఏదో ఆలోచిస్తూన్న సుబ్బారావుకు వెనుక 'బెల్లు' వినిపించింది. అప్రయత్నంగా అటుచూశాడు. తన రిక్షా వెనుక, మరో రిక్షాలో నల్లటోపీ వాడు!!

చిరాగ్గా ముందుకు తిరిగి కూర్చున్నాడు. 'మురళీ కేఫ్ దగ్గర ఆపహోయ్' అన్నాడు. రిక్షా ఆగింది. గబగబ రిక్షా దిగి హోటలుకి పోయాడు. పావు గంటలో భోజనం చేసి నలుప్రక్కలా చూశాడు. ఒక మూల ఖాళీ టేబిలు దగ్గర నల్లటోపీవాడు కూర్చుని తన వైపు చూస్తున్నాడు. సుబ్బారావుకు ఆశ్చర్యం వేసింది. 'వీడెక్కడపడ్తే అక్కడ ప్రత్యక్షమవుతున్నాడే' అనుకొని చేతులు కడుక్కుని బైటకు వచ్చాడు.

రిక్షా కదిలింది. కొంతదూరం పోయాక అటునుండి సిటీ బస్ రావడం చూసి ఒక ప్రక్కగా రిక్షా నిలబెట్టాడు. అటు తిరిగి చూసిన సుబ్బారావుకు వెనక మరొక రిక్షా వెనక ఆగి వుండటం చూశాడు. అందులో నల్లటోపీ!

సుబ్బారావు మరి స్థిమితంగా వుండలేక పోయాడు. 'వీడు తన వెంటపడడం నిజమా, లేకయాదృచ్ఛికమా' అనే సందేహం పట్టుకొంది. వీడి విషయం గమనించాలి అనుకొన్నాడు 'పార్కుస్ట్రీట్‌కు పోనీహోయ్' అన్నాడు రిక్షా అటు కదిలింది. కొంతసేపు గడిచింది. సుబ్బారావు వెనక్కు చూశాడు. ఆ రిక్షా తనవెంటే వస్తున్నాది. మరి రెండు మలుపులు త్రిప్పి తన యింటి వైపు మళ్ళించమని ఆజ్ఞ యిచ్చాడు. కాని, తన వెంటే వస్తున్న రిక్షా మాత్రం మరొక దిక్కుకు పోలేదు.

సుబ్బారావు అనుమానం తీరిపోయింది. వీడెవడో దొంగ వెధవలా వున్నాడు. లేక మరొకడో! ఎవరైనా తన వెంటపడటానికి కారణం? సుబ్బారావుకు తను డిటెక్టివ్ నవలల్లో చదివిన విషయాలు జ్ఞప్తికి వచ్చాయి. డబ్బున్న వ్యక్తులను దొంగలు అనుసరించడము, అఘాయిత్యాలు చేయడం, నిత్యం వింటున్నదే! అప్రయత్నంగా జేబు తడుముకొన్నాడు. బరువుగా తగిలింది!

ఆరోజు ఫస్టుతారీఖు, నాలుగువందల రూపాయలు జీతంగా పుచ్చుకొని, ప్రస్తుతం జేబులో వుంచుకొన్నాడు. కొంపతీసి ఎవరైనా...! గుండెఝల్లుమంది నెలపొడుగునా కష్టించిన

మకు ప్రతిఫలం— జీవనాధారం. యిది పోతే యింకేవైనా వుందా? ఊహుం, వీల్లేదు! భయంగా వెనక్కి చూశాడు. రిక్షా యథాప్రకారం వస్తున్నది. నల్లటోపీవాడు అందులో వుండనే వున్నాడు!

రిక్షా యింటిదగ్గర ఆగింది. ఒక్క అంగలో యింట్లో పడి వీధి తలుపుగడియ వేశాడు. తను వంటరిగాడు. ఏ ప్రమాదం జరిగినా సహాయం చెయ్యడానికెవరూ రాలేరు. గబగబ మేడ మీదకు వెళ్ళాడు కిటికీతలుపుతీసి చూశాడు. దూరంగా ఎవరో యిద్దరు మాట్లాడు కొంటున్నారు. నల్ల టోపీవాడు తన యింటి ముందే నిలుచుని చూస్తున్నాడు. ఒక్కసారి చెప్పరానంత భయంవేసింది.

'పోలీసులకు ఫోన్ చేద్దామా' అనుకొన్నాడు. కాని, ఫోన్ చెయ్యాలంటే బైటకు వెళ్ళాలంటే...ఎదురుగా నల్లటోపీ! ఏం చెయ్యడం. ఒక్కక్షణం ఆలోచించాక మంచి ఆలోచన తట్టింది. గబగబా వెళ్ళి పెట్టె తెరిచాడు. రివాల్వర్ బైటకుతీసి చూశాడు. ఎప్పుడో పదేళ్ళ క్రిందట లైసెన్సుతీసుకుకొన్నరివాల్వర్ అది! భయంతో చేతులు వణికాయి. మెల్లిగా క్రిందకు వచ్చాడు. వీధి తలుపుదగ్గర చేరేడు.

ఒక కన్ను పెట్టి తలుపుకున్న కంతద్వారా చూశాడు. ఉలిక్కిపడ్డాడు. ఎదురింటి గుమ్మంలో నిలుచుని చూస్తున్నాడు. ఒక్కక్షణం దేముడ్ని తలుచుకొన్నాడు. తన ఉద్దేశ్యం తలుపుతియ్యగానే పిస్టల్ గురిపెట్టడం, గట్టిగా నలుగుర్నీ పిలిచి ఆ వెధవని అప్పచెప్పడం! అంతే! మెల్లిగా తలుపు గడియతీశాడు.

'హాండ్సప్!' అని అరిచాడు గట్టిగా, నల్లటోపీ ఉలిక్కిపడ్డాడు మరి కొంతదూరంలో మాట్లాడుకొంటున్న యిద్దరు వ్యక్తులు, యీ కేకలు విని పరుగువేశారు.

'అటు కాల్చంటి! పారిపోతున్నారు?' కేక వేశాడు నల్లటోపీ వ్యక్తి.

'నన్ను మోసం చెయ్యలేవు! ఇంతవరకూ నీ ప్రవర్తన కనిపెడుతూనే వున్నాను కదిలితే కాల్చేస్తాను' అన్నాడు సుబ్బారావు. ఈ హడావిడికి ప్రక్కయిళ్ళవాళ్ళు కొందరు తలుపులు తీసుకువచ్చారు, మరి లాభంలేదని నల్లటోపీవాడు ఒకసారి సుబ్బారావు కాళ్లమీద కురికి, పడగొట్టేడు, ప్రకకు తృళ్ళిపోయిన రివాల్వరు అందుకొని పారిపోతున్న ఆ యిద్దరి వైపు గురిపెట్టి కాల్చాడు.

'ఆగండి! కదిలితే ప్రాణాలు పోతాయి' అన్నాడు గట్టిగా. వాళ్ళు ఆగేరు! ఈ హంగామాకు జనం పోగయ్యారు, నల్లటోపీవాడు ఆ యిద్దర్నీ తీసుకువచ్చాడు. గట్టిగా విసిల్ వేశాడొక్కసారి! ప్రక్కనున్న బీటు కానిస్టేబుల్ పరుగులో వచ్చాడు, నల్లటోపీవాడు సుబ్బారావుకి పిస్టల్ అందించాడు,

'థ్యాంక్స్! మీరు పొరబడ్డారు. నేను సి. ఐ. డి. ఇనస్పెక్టర్ని! జైలునుండి తప్పించుకొన్న యిద్దరు దొంగల్ని వెంటాడుతూంటే వీళ్లు కనిపించారు. మారు వేషాంలోవున్నా సులభంగా గుర్తించాను వీళ్ళని, ఆ దొంగలు వీళ్ళిద్దరే! ఇకమీద వెంట ఎందుకు వచ్చానో చెబుతా వినండి. మీ వద్దనున్న డబ్బుకొట్టేద్దామని వీళ్ళు ప్లాన్ వేస్తూంటే విని, రహస్యంగా వీళ్ళవెంటే మిమ్మల్ననుసరించాను. మీ దయవల్ల తిరిగి పట్టుకొన్నాను' అన్నాడు నల్లటోపీవాడు. సుబ్బారావు ఆశ్చర్యంతో చూశాడు,